దైవభక్తికన్నా దేశభక్తి మిన్న

‘భారతీయం’

# కళార్చన 2019

జనవరి 10, 2019 నుండి

---

మెప్పు కోసం కాదు ... మార్పుకోసం .... మంచి రేపటి కోసం

## జాతీయ నాటకోత్సవాల – బ్రోచెర్

20వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఎన్.టి.ఆర్ కళాపరిషత్, ఒంగోలు వేదికనందు జనవరి 10, 2019 నుండి జరుగు ‘భారతీయం’ కళార్చన 2019 : 64+ కళల సంబరాలు లో భాగంగా నిర్వహించు జాతీయ నాటకోత్సవాల అప్లికేషన్ www.kalarchana.in వెబ్ సైట్ ద్వారా విడుదల చేయడం జరిగింది. అవినీతి నిర్మూలన, ప్రకృతి సమతుల్యత, సుస్థిర ప్రగతి, జాతీయ సమైక్యతే లక్ష్యంగా చేస్తున్న ఈ 'భారతీయం' కళార్చన 2019 : 64+కళల సంబరాలుకు అన్ని రాష్ట్రాల అన్ని భాషల నాటక కళా సంస్థలకు ఆహ్వానం.

అన్ని రకముల నాటకాలకు అవకాశం కలిగే విదంగా పోటీతత్వంతోకాక ఫెస్టివల్ నేపధ్యం లో జాతీయ నాటకోత్సవాలకు పద్య, గద్య, సంగీత, నృత్య, చారిత్రాత్మక, సామాజిక, పౌరాణిక, ప్రయోగాత్మక, జానపద, కల్పిత, ముఖాభినయం, హాస్య, బాల, యువ, మహిళా, స్టేజి, ఎరీనా, వీధి,.... ఇలా వివిధ విభాగాలను, వివిధ కాలపరిమితులలో అన్ని భాషల కళా సంస్థలను ఆహ్వానంపలుకుతున్నాము. నాటక కాలపరిధి మరియు నాటక అంశాలను దృష్టిలో వుంచుకొని క్రింది పట్టికలో తెలిపిన విధముగా అన్ని రకముల నాటకములకు గౌరవ పారితోషకం ఇవ్వడం జరుగుతుంది.

కళాసంస్థలు నవంబర్ 30వ తారీకు లోపల క్రింది నియమాల లో తెలియజేసిన విదంగా అప్లికేషన్ ను పంపగలరు. దేశం నలుమూలల నుండి అన్ని భాషల కళారూపాలను ఆహ్వానం పలుకుతున్న ఎడల, ఈ సంవత్సరం నుండి వీడియో స్క్రూటినీ ద్వారానే నాటక కళారూపాలను ఎంపిక చేయదలిచాం. దరఖాస్తు చేసే వారు అప్లికేషన్ ఫీజు కట్టనవసరం లేదు. డిసెంబరు 15 లోపల స్క్రూటినీ లో సెలెక్ట్ అయిన కళారూపాల సమాచారం ఆయా సంస్థలకు తెలియ జేయడం జరుగుతుంది.

# విషయ సూచిక :

a) గౌరవ పారితోషకం, వసతుల మరియు బహుమతుల వివరాలు - 2

b) మార్గదర్శకాలు మరియు ముఖ్య నియమాలు - 3

c) దరఖాస్తు - 5

# గౌరవ పారితోషకం, వసతుల మరియు బహుమతుల వివరాలు

| గౌరవ పారితోషకం (నాటక కాలపరిధి మరియు నాటక అంశాల ఆధారంగా) | | | | | |
|---|---|---|---|---|---|
| ప్రదర్శన సమయము | కనీస గౌరవ పారితోషకం | పద్య, గాన, నృత్య ఆధార ప్రదర్శనలకు | అసాధారణ సెట్టింగ్స్ తో స్పెషల్ ఎఫెక్ట్స్ చేస్తే | చారిత్రాత్మక, పౌరాణిక, జానపద కాస్ట్యూమ్స్ ఉంటే | గరిష్ట గౌరవ పారితోషకం |
| 25 – 40 ని ★ | 20,000/- & ప్రయాణ సబ్సిడీ | +2,000/- | +10,000/- వరకు | +10,000/- వరకు | 42,000/- వరకు & ప్రయాణ సబ్సిడీ |
| 45 ని– 1 గం ★ | 25,000/- & ప్రయాణ సబ్సిడీ | +3000/- | +10,000/- వరకు | +10,000/- వరకు | 48,000/- వరకు & ప్రయాణ సబ్సిడీ |
| 1 గం 15 ని నుండి 1 గం 50 ని ★ | 30,000/- & ప్రయాణ సబ్సిడీ | +4000/- | +10,000/- వరకు | +10,000/- వరకు | 54,000/- వరకు & ప్రయాణ సబ్సిడీ |
| 2 గం ★ ప్లస్ | 35,000/- & ప్రయాణ సబ్సిడీ | +5000/- | +10,000/- వరకు | +10,000/- వరకు | 60,000/- వరకు & ప్రయాణ సబ్సిడీ |

ఇతర పారితోషక, వసతుల మరియు బహుమతుల వివరాలు :

- **కనీస గౌరవ పారితోషకం** మీ నాటక సమయం ఆధారంగా నిర్ణయించడం జరిగింది. బాల/యువ/మహిళా/స్టేజి/ ఎరీనా/వీధి బేధాలు లేకుండా **గరిష్ట గౌరవ పారితోషకం** కళార్చన-2018 నాటక గుణనిర్ణేతలు మీ నాటక ప్రదర్శనలోని అంశాలు, నాణ్యత మరియు పరిమాణం ద్వారా నిర్ణయిస్తారు.
- రచయిత పారితోషకం : ఈ సంవత్సరం నుండి కనీస పారితోషకంలో 10 % రచయిత పారితోషకంగా DD ఇవ్వడం జరుగుతుంది.
- ప్రయాణ సబ్సిడీ : ఒంగోలుకి 300 కిలోమీటర్ల లోపు ఉన్న కళాసంస్థలకు ప్రయాణ సబ్సిడీ ఎన్.టి.ఆర్ కళాపరిషత్ తరుపున ఇవ్వడం జరుగుతుంది (కిలో మీటర్ల ఆధారంగా 50 % స్లీపర్ క్లాసు(రైలు) రేటులో). ప్రయాణ సబ్సిడీ పొందడానికి కళాసంస్థలు రైలు / బస్సు టికెట్లు లేదా కార్/జీప్ డీజిల్ బిల్ జిరాక్స్/ఇమేజ్ సబ్మిట్ చేయగలరు.
- మీ ప్రదర్శన డేట్స్ లో రెండు రోజుల వసతి మరియు భోజన ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.
- ప్రేక్షక ఆదరణ పొందిన నాటకాలకు, దర్శకులకు, రచయితలకు, నటులకు, సాంకేతిక నిపుణలకు ప్రత్యేక బహుమతులు, బ్లాగ్ లో e-సర్టిఫికేట్ కేటాయించడం జరిగింది.

# మార్గదర్శకాలు మరియు ముఖ్య నియమాలు :

1. దరఖాస్తు పంపవలసిన ఆఖరు తేది 30-11-2018.
2. ఒక సమాజం/డైరెక్టర్ యొక్క ఎన్ని నాటకాలకైనా దరఖాస్తు పంపవచ్చు. అయితే దరఖాస్తులను విడి విడిగా పంపవలెను. ఎన్.టి.ఆర్ కళాపరిషత్ 20వ వార్షికోత్సవం సందర్భంగా పూర్వం ఒంగోలు లో ప్రదర్శించిన కళారూపాలను ఇంకొకసారి అనుమతిస్తున్నాం.
3. సంగీత, నృత్య, పౌరాణిక, జానపద అంశాలు ఉన్న నాటకాలు మినహాయించి అన్ని నాటకాలూ "భారతీయం " ఆశయాలకు దగ్గరగా ఉండాలి. అనగా అవినీతి/కాలుష్య నివారణ ,సుస్థిర ప్రగతి, మానవతావిలువలు, దేశభక్తి, జాతీయ సమైక్యత అంశాలకు సంబంధించినవై ఉండాలి. సంగీత, నృత్య, పౌరాణిక, జానపద నాటకాలలో కూడా దైవభక్తినేకాక మానవతా విలువలు ఎక్కువ ఉండేటట్లు చూడమని సూచన.
4. **<u>ప్రాధమిక పరిశీలన విధానం:</u>** మా నూతన ప్రాధమిక పరిశీలన విధానంలో కళాసంస్థలకు కాలయాపన జరుగకుండా, సౌకర్యవంతంగా పాల్గొనేటట్లు సంస్కరణలు జరిగాయి. ప్రత్యక్ష ప్రాధమిక పరిశీలనను ఈ సంవత్సరం నుండి రద్దు చేసాము. వీడియో పరిశీలన ద్వారా మీ నాటకాన్ని మా గుణనిర్ణేతలు పరిశీలించి ఎంచుకోవడం జరుగుతుంది. వీడియో పరిశీలనకొరకు మీరు వీడియో ఈ విధముగా పంపవలెను :
   a. వీడియో 1 (తప్పనిసరిగా పంపవలసినది) : అంతరాయం లేకుండా తీసిన మీ ప్రాక్టీసు వీడియో ( **2030** అనే అంకెల కోడ్ ని ఒక చార్టు/కాగితం మీద పెద్దగా వ్రాసి ముందు చూపించి ఆ తదుపరి మీ ప్రాక్టీసు నాటకాన్ని కట్ చేయకుండా వీడియో తీయాలి).
   b. వీడియో 2 (తప్పనిసరి కాదు): కాస్ట్యూమ్ మరి సెట్టింగ్స్ తో ఉండే మీ సంపూర్ణ వీడియో . (ఎప్పటిదైన కావచ్చు).
5. మీ దరఖాస్తు, మరియు దరఖాస్తులో అడిగిన సమాచారమును పూర్తిగా జతపరచి పంపవలెను. వీడియో లో ఎటువంటి అంతరాయం ఉండకుండా చుసుకొనవలెను. క్లారిటీ తో వీడియో తీయగలిగే మంచి సెల్ ఫోన్ లేదా వీడియో కేమెరాని వాడగలరు. వీడియో తీసే విషయం లో మీకు అవగాహన కొరకు మేము సహాయం చేయగలం. 9848910111 (ఈదర భరత్) నంబరుకు ఫోన్ లేదా whatsapp చేసి తగిన సహకారం పొందగలరు.

6. వీడియో 1 (ప్రాక్టీసు వీడియో) లో నటించిన నటీనటులు మాత్రమే తుది ప్రదర్శనలో నటించవలెను. అనుమతి లేకుండా మార్పులు చేయరాదు.
7. మీ దరఖాస్తు మరియు దరఖాస్తులో అడిగిన సమాచారమును జతపరచి ఈమెయిలు ద్వారా కానీ పోస్టు ద్వారా గానీ పంపవచ్చును.
    a. ఈమెయిలు ద్వారా అయితే valueskalarchana@gmail.com కి మీ దరఖాస్తు సమాచారం యొక్క స్కాన్ కాపీస్/word ఫైల్స్ మరియు వీడియో లింకు (Google Drive Link or YouTube Link) ఈమెయిల్ చేయగలరు
    b. పోస్టు/కొరియర్ ద్వారా అయితే మీ దరఖాస్తు సమాచారం మరియు మీ వీడియో CD/ DVD/ PENDRIVE ని ఈ అడ్రస్ కి పంపగలరు : ఈదర హరిబాబు, అధ్యక్షులు, ఎన్.టి.ఆర్. కళాపరిషత్ , ZP చైర్మన్ క్యాంపు కార్యాలయము, సంతపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 523 001.
8. స్త్రీ పాత్రలు స్త్రీలే ధరించవలెను. పురుష పాత్రలు పురుషులే ధరించవలెను. నటీనటులు పాత్రకు తగిన శరీరాకృతి కలిగివుండాలి.
9. రంగస్థలంపై ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేయబడును. ప్రదర్శనకు సాధారణంగా ఉపయోగించుకొనే లైటింగ్ పరికరాలు (స్పాట్ లైట్, డిమ్మర్ మరియు కలర్ లైట్స్ ) ఏర్పాటు చేయబడును.
10. ఏ కారణము తెలుపకుండానే ప్రాధమిక పరిశీలన నుండి గానీ ఉత్సవాలనుండి గానీ ప్రదర్శనలను తొలగించుటకు పరిషత్ వారికి పూర్తి అధికారం కలదు. న్యాయపరమైన విషయాలు ఒంగోలు పరిధిలోనే పరిష్కరించుకోవలెను.

# ‘భారతీయం’ – కళార్చన 2019

## ఒంగోలు , ఆంధ్ర ప్రదేశ్ , ఇండియా

## దరఖాస్తు (నాటక విభాగం)

*( ఈ దరఖాస్తు పురించక ముందే మార్గదర్శకాలు మరియు ముఖ్య నియమాలు పూర్తిగా చదవగలరు )*

1. ప్రదర్శన పేరు: ____________________________________________

2. విభాగం(మీ ప్రదర్శన వీటిలో ఏ విభాగాల్లో ఉంటుందో వాటికీ టిక్కు☑ పెట్టండి)

పద్య☐ గద్య☐ సంగీత☐ నృత్య☐ చారిత్రాత్మక☐ సామాజిక☐ పౌరాణిక☐ ప్రయోగాత్మక☐ జానపద☐

కల్పిత☐ హాస్య☐ ఏక పాత్ర☐ ముఖాభినయం☐ బాల☐ యువ☐ మహిళా☐

స్టేజి☐ ఎరీనా☐ వీధి☐ వేరే విభాగం : ______________________________

3. ప్రదర్శన కాలపరిమితి: ____________________

4. సమాజం పేరు, చిరునామా, ఫోన్/సెల్ నెం, ఈమెయిల్:

5. సమాజం అధ్యక్షులు/కార్యదర్శి పేరు,చిరునామా,ఫోన్/సెల్ నెం, ఈమెయిల్.:

6. దర్శకులు పేరు,చిరునామా, ఫోన్/సెల్ నెం., ఈమెయిల్:

7. రచయత పేరు,చిరునామా, ఫోన్/సెల్ నెం., ఈమెయిల్:

8. మీ నాటకం పూర్వం ఎక్కడైనా ప్రదర్శించారా ?   ఒకవేళ ప్రదర్శిస్తే ఆయా పరిషత్ / ఫెస్టివల్ వివరాలు :

9 . మీ ఫౌండేషన్ యొక్క నియమావళిని, విధి విధానములను పూర్తిగా చదివి తెలుసుకొనియున్నాము. అందుకు నేను మరియు మా సమాజ సభ్యులము బద్ధులమైయుండగలవారము. ఈ క్రింది సమాచారమును జతపరుస్తున్నాము:

a) 50 పదాలలో సంక్షిప్త కథా సారాంశము (ప్రేక్షకుల కొరకు)
b) 150 పదాలలో మీ రంగస్థల బృందం గురించి పరిచయం (ప్రేక్షకుల కొరకు)
c) ఒక పేజి మించకుండా సంక్షిప్త కథా సారాంశము (విలేకరుల కొరకు)
d) రచనా ప్రతి
e) స్క్రూటినీ వీడియో యొక్క లింకు లేదా CD/ DVD/ PENDRIVE
f) రచయిత అనుమతి పత్రము
g) కళాకారుల & వివిధ కార్యదర్శుల జాబితా (వారి పేరు, వయసు, లింగము, పాత్ర మరియు ఫోన్ నెంబర్)
h) టెక్నికల్ సమాచారం : మీరు వినియోగించే స్టేజి ఏరియా, ప్రాపర్టీ, సౌండ్, లైటింగ్, ఇతర వివరాలు
i) మీ ప్రదర్శన యొక్క ఆర్టికల్స్ / రివ్యూస్ (తప్పనిసరి కాదు)

10. సమాజ ప్రతినిధి పేరు : ___________

11. సమాజ ప్రతినిధి సంతకం (తేది తో) మరియు సమాజం ముద్ర   : ___________

వివరములకు ఈ క్రింది కార్యనిర్వాహకులని సంప్రదించగలరు:

అన్నమనేని ప్రసాదరావు-9347505277, జుజ్జూరి వెంకటరావు-9949722654, కొలకలూరి విజయ-9000982216.

website : www.kalarchana.in ,  www.kalarchana2019.wordpress.com  Email : valueskalarchana@gmail.com

చిరునామా : ఈదర హరిబాబు, అధ్యక్షులు, ఎన్.టి.ఆర్. కళాపరిషత్ , ZP చైర్మన్ క్యాంపు కార్యాలయము, సంతపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 523 001.